క్లుప్తంగా

డెంగీపై అవగాహన ర్యాలీ



మొవ్వ: ఏ రకమైన జ్వరం వచ్చినా పీహెచ్‌సీలో వైద్యం చేయించుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ ఎం.వేదరాజ్, డాక్టర్ సీహెచ్ రాజేశ్వరి సూచించారు. మొవ్వ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డెంగీ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. నివాస పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. సీహెచ్‌వో శంకరరావు, విజయ్ కుమార్, విజయదుర్గ, విజయకుమారి, లక్ష్మి, రామాంజనేయులు, ఆశావర్కర్‌లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు అనీల, మేరీ కత్రిన మాట్లాడుతూ డెంగీ వ్యాప్తి, నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మెండా ఝాన్సీ, మెండా సురేష్, సుమ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. మండవల్లి సర్పంచ్ మెండా ఝాన్సీ, సురేష్ దంపతులకు స్థానిక పీహెచ్‌సీలో ఘనంగా సత్కరించారు. జిల్లాస్థాయిలో మండవల్లి పంచాయతీకి హెల్దీ పంచాయతీగా అవార్డు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సుమ, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి



గుడివాడ టౌన్: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో గుడివాడ న్యాయవాదులు మంగళవారం ధర్నా నిర్వహించారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ బకాయిలు రూ.75 కోట్లు తక్షణమే విడుదల చేయాలని, లా నేస్తంతో పాటు న్యాయవాదుల కుటుంబాలకు డెత్ బెనిఫిట్ రూ.30 లక్షలు ప్రకటించి నిధులు విడుదల చేయాలని, న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పఠాన్ బాజీఖాన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మలచర్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం కమిటీ ఏర్పాటు



ముదినేపల్లి రూరల్: పెదగొన్నూరు పద్మశాలి సంఘం గ్రామ కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. సంఘం ఉమ్మడి గోదావరి జిల్లా అధ్యక్షుడు వానపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గోలి చంద్రశేఖర్, దివి లక్ష్మీ ఆధ్వర్యంలో స్థానిక వీవర్స్ సొసైటీలో కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా టంటం ఫణికుమార్ ఉపాధ్యక్షుడిగా మురుగుడు నాగ వెంకటేష్, గుగ్గిలు నాగబాబు, ప్రధాన కార్యదర్శిగా తిల్లారి మధు కార్యదర్శులుగా తుమ్మలపల్లి సుధాకర్, కవుతరపు శ్రీనివాసరావు, కోశాధికారిగా ఇమ్మంది నాగమల్లేశ్వరరావు ఎంపికయ్యారు. కమిటీ సభ్యులుగా కవుతరపు సుధాకర్, మురుగుడు ప్రసాద్, ఓదంటి సత్యనారాయణ, విత్తంశెట్టి కోమలతేజ, నందం శ్రీనివాసరావు, టంటం ఉమాకుమార్, ఐకా బాలరాజు, తుమ్మరచర్ల శ్రీనివాసరావు, అంజూరి మురళి నియమితులయ్యారు. పద్మశాలి కులస్తుల సంక్షేమానికి నూతన కమిటీ కృషి చేయాలని సంఘ ప్రముఖులు కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కైకలూరు: మండలంలోని పల్లెవాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వంలో కేటాయించిన నిధులు, మండల పరిషత్, గ్రామ పంచాయతీ, ఎంపీ లాడ్స్ నిధులు రూ.40 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ప్రారంభించారు. నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మించాలని కాంట్రాక్టరును ఆదేశించారు. సర్పంచ్ దుట్టా మణి, వీర శ్యామ్ కుమార్, కైకలూరు ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, ఉపసర్పంచ్ తోట నాగేశ్వరరావు, ఎంపీటీసీ సాదు కొండయ్య, గంగుల అశోక్, దండే రవి ప్రకాష్,తోట మహేష్, దుట్టా మోహన్, కోటే విజయ్ కుమార్, మత్తె బసవ శంకర్, అన్నయ్యబాబు, చింతల జేమ్స్, యేసుబాబు, గూడపాటి రామస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు రంగా





మంటాడలో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే కైలే, గుడివాడలో రంగా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

- ఎంపీ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యేలు కైలే, కొడాలి, డీఎన్నార్
- గుడివాడ, పామర్రు, కైకలూరులో ఘనంగా రంగా జయంతి

పమిడిముక్కల: ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు రంగా అని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి అన్నారు. మండలంలోని మంటాడ సెంటరులో వైఎస్సార్ సీపీ నాయకుడు యేనుగ మస్తాన్ రావు ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ వేడుకలకు హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండ, దండగా రంగా నిలిచారన్నారు. రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, సర్పంచి నందమూడి వీరమ్మ, ఎంపీటీసీ మేరుగ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ బొర్రా చిన్నబాబు, నాయకులు కొడెబోయిన కోటేశ్వరరావు, మారపాక మహేష్, కొడాలి రాంబాబు, గరికేపూడి బుజ్జి, సర్పంచ్ అంజిబాబు పాల్గొన్నారు. మండలంలోని కృష్ణాపురం, వేల్పూరు, ముళ్లపూడి గ్రామాల్లో రంగా జయంతి ఘనంగా నిర్వహించారు.

రంగా ఆశయాలు నెరవేర్చేందుకు కృషి –ఎమ్మెల్యే కొడాలి నాని

- గుడివాడ టౌన్: వంగవీటి మోహనరంగా ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం వంగవీటి మోహనరంగా జయంతి ఘనంగా నిర్వహించారు. రంగా చిత్రపటానికి ఎమ్మెల్యే కొడాలి నాని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగా ఆశీస్సులతో ఆయన వదిలివెళ్లిన లక్ష్యాలను సాధించడానికి పున రంకితం అవుతామని అన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం అలుపెరుగని పోరాటం చేసి అదే పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన నాయకుడు రంగా అన్నారు. ఆయన మృతి చెంది 35 ఏళ్లు పూర్తయినా ఇంకా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారంటే అది ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు పాలేటి చంటి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు మాదాసు వెంకట లక్ష్మీకుమారి, జ్యోతుల సత్యవేణి, వీరిశెట్టి నరసింహరావు, పి.రమేష్, ఎస్.నీలవేణి, పి.వెంకట్, తోట శివాజి, అడబాల అప్పారావు పాల్గొన్నారు.

కైకలూరు: రంగా జయంతి సందర్భంగా కైకలూరు గాంధీబొమ్మ సెంటర్, ఆటపాక రామాలయం, కోరుకొల్లు గ్రామాల్లో రంగా విగ్రహాలకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. కోరుకొల్లు, కైకలూరు గ్రామాల్లో అన్నసమారాధన నిర్వహించారు. కైకలూరులో యువత భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, దూలం శ్యామ్ కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ళ బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, చెన్నంశెట్టి నాగరాజు, భావిశెట్టి నాగేశ్వరరావు, ఎంపీటీసీ పట్టపు బాలమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు అంకెం నరసయ్య, నిమ్మల సాయి, అద్దంకి వెంకట శ్రీనివాసరావు, కన్నా మునలయ్య, తులసి పూర్ణ, రఘు పాల్గొన్నారు.

- పామర్రు: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో రంగా జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రంగా చిత్రపటానికి వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కై లే జ్ఞానమణి పూలమాలలువేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, మండల ఆర్‌బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ డి.బాల వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షు డు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎం.సుబ్రమణ్యం, కాకర్ల శ్రీనివాసరావు, డీడీ ప్రసాద్, కృష్ణ, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఉండ్రపూడిలో రంగా విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డీవై దాసు నివాళులర్పించారు. టీ వాసు, ఎం.శ్రీనివాసరెడ్డి, జె. కేశవరావు, ఎం కార్తీక్, కె.భరత్, మేక హరిబాబు, డి.ఏడుకొండలు పాల్గొన్నారు.
- పమిడిముక్కల: మండలంలోని వేల్పూరులో వంగవీటి మోహనరంగా జయంతి మంగళవారం ఘనంగా జరిపారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు యేనుగ మస్తాన్ రావు, మాజీ సర్పంచ్ తిరుమలశెట్టి బోసుబాబు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులకు బోసుబాబు నోటు పుస్తకాలను అందజేశారు. కృష్ణాపురం సెంటర్‌లోని రంగా విగ్రహానికి మాజీ ఎంపీటీసీ వీరంకి చిరంజీవి, వార్డు మెంబర్ యార్లగడ్డ శివ నివాళులర్పించారు.
- మండవల్లి: మండవల్లిలో వంగవీటి మోహనరంగారావు జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. రంగా విగ్రహానికి రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా అన్నారు. ఈ సందర్భంగా 2023లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన చెల్లెటి యువ సాయి ప్రదీప్‌ను శాలువాతో సత్కరించి, ఆర్థిక ప్రోత్సాహం అందజేశారు. గుడివాడ చిట్టిబాబు, బోయిడి సురేష్, కూనాబత్తుల రాంబాబు, వి హనుమాన్ ప్రసాద్, గుడివాడ తంబి, గాదె రాజారావు, గుడివాడ ప్రసాద్, గుడివాడ మురళీ, గనిశట్టి మెహర్‌కుమార్, గుడివాడ బాలాజీ, మండల రాధా, రంగా మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.
- ముదినేపల్లి రూరల్: దివంగత వంగవీటి మోహనరంగా బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అభివర్ణించారు. స్థానిక రంగా విగ్రహం వద్ద జయంతి మంగళవారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య వైఎస్సార్ సీపీ నేతలు ఈడే వెంకటేశ్వరరావు, బొర్రా శేషుబాబు, కోమటి విష్ణువర్ధన్, షేక్ అల్లాభక్షు, గంటా కోటేశ్వరరావు, పేతు రాజా తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలన అందిస్తున్న సీఎం

ఎమ్మెల్యే డీఎన్నార్



చింతపాడులో ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

మండవల్లి: మండలంలోని చింతపాడులో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) మాట్లాడుతూ ఎవ్వరికీ ఎలాంటి అన్యాయం జరుగకూడదని సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో 491 మందికి వివిధ ధ్రువపత్రాలు అందజేస్తుండటం హర్షణీయమన్నారు. పారదర్శక పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. మొక్క నాటారు. జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, సర్పంచ్ ఘంటసాల భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ మోరు రమణ, ఎంపీటీసీ జయమంగళ లక్ష్మి, జిల్లా వైఎస్ఆర్ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, ప్రముఖులు పాల్గొన్నారు.

- ముదినేపల్లి రూరల్: మండలంలోని అల్లూరులో జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) మాట్లాడుతూ ప్రజాసమస్యలు సత్వరమే పరిష్కారమయ్యేందుకు స్థానికంగా క్యాంపులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. స్థానిక నేతలతో కలిసి మొక్కలు నాటారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ సీలం రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సతీష్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, తహసీల్దార్ కే శ్రీనివాస్, ఎంపీడీవో పీ మల్లీశ్వరీ, పలువురు అధికారులు, స్థానిక నేతలు, సిబ్బంది పాల్గొన్నారు.
- గుడివాడరూరల్: ప్రజలకు అవసరమైన పౌర సేవలను ఇంట ముంగిటకు తీసుకెళ్లి ఇవ్వడమే జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశమని గుడివాడ ఆర్డీవో పి.పద్మావతి అన్నారు. వలివర్తిపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌లతో కలసి ఆర్డీవో ప్రజలకు వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఆర్ఐ నాగబాబు, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ కలపాల కిరణ్, సచివాలయాల కోఆర్డినేటర్ కారే జోసఫ్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చింతా శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దె వెంకట రామాంజనేయుల (రాము), మాజీ సర్పంచ్ శాయిన నాగబాబు, మాజీ ఉప సర్పంచ్ కండవల్లి రవితేజ, రెవెన్యూ, ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.
- గుడివాడ టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమాలు పట్టణంలో మంగళవారం కొనసాగాయి. 20వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆర్డీఓ పి.పద్మావతి 11 రకాల సేవలకు సంబంధించి 150 ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ వి. మురళీకృష్ణ, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, కృష్ణమోహన్ పాల్గొన్నారు. స్థానిక రాజేంద్రనగర్ లోని 3వ వార్డు సచివాలయంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు 98 మందికి ధ్రువీకరణపత్రాలు అందజేశారు.
- గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఆర్.వెంకట్రావు, తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 54 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, కో ఆప్షన్ సభ్యుడు ఎస్.చిట్టిబాబు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కె. నాగరాజు, గ్రామ కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.
- వెంట్రప్రగడ : జగనన్న సురక్షతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో సచివాలయం-1 కు సంబంధించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ మండవ దేదీప్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సురక్ష ద్వారా సుమారు 279 మందికి ఉచితంగా పత్రాలు ఇచ్చామన్నారు. ఎంపీటీసీలు చదలవాడ పద్మజ, జాజుల శ్రీనివాసరావు, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి. నాగభూషణం , సర్పంచి అప్పికట్ల ఆశాజ్యోతి, ఉప్ప సర్పంచ్ వెంట్రప్రగడ గోపాలకృష్ణ (వెంకన్న), వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ మండవ జానక రామయ్య, కార్యదర్శి సాగరరాణి, వీఆర్వో చాట్ల అజయ్‌కుమార్ పాల్గొన్నారు.
- పమిడిముక్కల: కపిలేశ్వరపురం సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును సద్వినియోగం చేసుకొని అవసరమైన ధ్రువపత్రాలు పొందవచ్చని తహసీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాప్రవీణ్, కార్యదర్శి విద్యాధర్, సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీలు అంకకుమారి, మరీదు రాజ్యలక్ష్మి, సచివాలయాల కన్వీనర్ పరసా జగన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- కైకలూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ఆలపాడు, కలిదిండి మండలం కొచ్చర్ల గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువపత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. ఆయా కార్యాలయాల వద్ద మొక్కలు నాటారు. ఎంపీపీలు చందన ఉమా మహేశ్వరరావు, అడవి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ళ బేబీ, కైకలూరు ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, సర్పంచ్‌లు కృష్ణకుమారి, ఆలా రాము, పీఏసీఎస్ అధ్యక్షుడు దాసరి చార్లెస్, ఎంపీటీసీ సభ్యులు నల్లగచ్చు ధనలక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు,తహసీల్దారు బి.మురళీకృష్ణ, వంశీ, ఎంపీడీవో రాంబాబు, ఐసీడీఎస్ అధికారి ఆనంద్, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు పాల్గొన్నారు.
- కనుమూరు(పామర్రు): మండలంలోని కనుమూరులో సురక్ష శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏరమాదేవి, ఎంపీటీసీ టీ శ్రీనివాసరావు,పీ రత్నకుమారి, మండల ఆర్‌బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి, సర్పంచ్ సుఖవేణి, కొడాలి సురేష్, నాగరాజు, ఆంజనేయులు, ప్రత్యేక అధికారి మురళి కిషోర్, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, ఎంఈవో పద్మరాణి, స్థానికులు పాల్గొన్నారు.

దివంగత సీఎం రోశయ్యకు ఘన నివాళి

గుడివాడ టౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతిని మంగళవారం నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం పట్టణ అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, వాసవిక్లబ్ పూర్వ అధ్యక్షుడు జీవీకే ప్రసాదు, అధ్యక్షుడు టీవీ సుబ్బారావు, ఉపాధ్యక్షుడు ఎస్.వెంకన్నబాబు, ఎం.గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై టమాటా విక్రయం



వినియోగదారులకు టమాటాలు విక్రయిస్తున్న దృశ్యం

గుడివాడరూరల్: ప్రజా శ్రేయస్సుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవసరమైన మేలైన చర్యలను ఎప్పటికప్పుడు తీసుకుంటున్నారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. రాష్ట్రంలో టమాటా ధరలు అమాంతం పెరగడంతో రైతు బజారుల్లో సబ్సిడీపై రూ.50లకే టమాటాలను విక్రయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈక్రమంలో గుడివాడ రైతుబజారులో సబ్సిడీ టమాటాల విక్రయ కేంద్రాన్ని శశిభూషణ్ మంగళవారం ప్రారంభించారు. వినియోగదారులకు టమాటా లకు విక్రయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తుందన్నారు.

టమాటాలను గుడివాడ రైతుబజారుకు తీసుకురావడానికి రవాణా ఖర్చులతో కిలో రూ.97 అవుతుందన్నారు. అయినా రూ.50కే విక్రయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రైతుబజారు ఎస్టేట్ ఆఫీసర్ శ్రీకాంత్, వైఎస్సార్ సీపీ నాయకులు యార్లగడ్డ మురళీ, రైతుబజార్ సిబ్బంది, వినియోగదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు: స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద పామర్రు, పెదపారుపూడి, ఉయ్యూరు మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన అంగన్‌వాడీ కార్యకర్త దారం అన్నపూర్ణకు న్యాయం చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ శిబిరాన్ని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సందర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విచారణ ఆధారంగా బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బాధితురాలికి అవసరమైతే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారుల నివేదికల ఆధారంగా న్యాయమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంటనే విచారణ చేసి ఎఫ్ఐఆర్ కట్టవలసిందిగా సీఐ వెంకటనారాయణను ఆదేశించారు. పామర్రు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కృష్ణాజిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి, జిల్లా అధ్యక్షులు నిర్మల జ్యోతి, నాంచారమ్మ, రెజీనా రాణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి రవి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి



తోట్లవల్లూరులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి, పక్కన ఎమ్మెల్యే కైలే

పామర్రు(తోట్లవల్లూరు): రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి అన్నారు. మంగళవారం తోట్లవల్లూరు, పాములలంక, బద్రిరాజుపాలెం, చాగంటిపాడు, దేవరపల్లి గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ల మాట్లాడుతూ నవరత్న పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ ఆర్థిక చేయూతను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు, ఇబ్బందులు పెట్టినా మొక్కవోని దీక్షతో రాష్ట్రాభివృద్ధికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పాడైపోయిన రహదార్లను ప్రాధాన్యతా క్రమంలో తీసుకుని అభివృద్ధిపర్చటం జరుగుతోందన్నారు. రూ.40 లక్షలతో నిర్మించిన రహదార్లను ప్రారంభించారు.

త్వరలో పాముల లంక బ్రిడ్జి నిర్మాణం..

పాములలంక వద్ద ఉన్న కృష్ణానదిపై నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. బ్రిడ్జి ఆవశ్యకత గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బ్రిడ్జి వల్ల నది అవతల ఉన్న 7 గ్రామాలకు మేలు జరుగుతుందన్నారు. బద్రిరాజుపాలెం గ్రామంలో ఆళ్ల వారి అంకమ్మతల్లిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. చాగంటిపాడు గ్రామంలోని పలు సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు పొందే విధంగా జగనన్న సురక్ష పథకం ద్వారా తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు మోర్లరామచంద్రరరావు, నాయకులు మోర్ల పూర్ణ ప్రసాద్, రాధ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మన్యంవీరుడు అల్లూరికి నివాళి



అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కోసూరు(మొవ్వ): విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు జయంతిని మండలంలోని కోసూరు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి గ్రామ ప్రధాన కూడలిలోని అల్లూరి విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. నాయకులు గోగినేని పెరుమాళ్లు, గ్రామ సర్పంచ్ పెనుమూడి రమేష్, ఉప సర్పంచ్ చిందా రామకృష్ణరాజు, తూములూరి సత్యనారాయణ, డొక్కు కృష్ణ, చిందా వీర వెంకట నాగేశ్వరరాజు, తాతా అంజయ్య పాల్గొన్నారు.

కైకలూరు: మన్యంవీరుడు, విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతిని భుజబలపట్నం గ్రామంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) హాజరయ్యారు. ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కూరెళ్ల బేబీ, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, వాసవి రవిరాజు, ఉప సర్పంచ్ జంగం మోషే, గురజాల వేణు, కో ఆప్షన్ సభ్యులు సోమల శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

- గుడివాడ టౌన్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును యువత ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్‌లోని అల్లూరి విగ్రహానికి నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాదు, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి సీహెచ్‌డీ రామకృష్ణ, ఎల్ చిట్టిబాబు, ఎం.శివరామకృష్ణ పాల్గొన్నారు.
- గుడివాడ టౌన్: అల్లూరి సీతారామరాజు జయంతి తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్‌లోని అల్లూరి కాంస్య విగ్రహానికి క్లబ్ సభ్యులు నివాళులర్పించారు. క్లబ్ ఇన్‌చార్జ్ మెరుగుమాల బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి, కె.రామకృష్ణ, కె.రామారావు, వి. ఆదినారాయణ, చిన్నం గంగాధరరావు, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కైకలూరు: మన్యంవీరుడు, విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతిని భుజబలపట్నం గ్రామంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) హాజరయ్యారు. ఎంపీపీ అడవి కృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు కూరెళ్ల బేబీ, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, వాసవి రవిరాజు, ఉప సర్పంచ్ జంగం మోషే, గురజాల వేణు, మండల కో ఆప్షన్ సభ్యులు సోమల శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

- పెదపూడి(మొవ్వ): అల్లూరి సీతారామ రాజు జయంతిని మండలంలోని పెదపూడి సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకులు తాతా రాంబాబు పూలమాలలేసి నివాళులర్పించారు. కోసూరు ప్రధాన కూడలిలోని అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి గ్రామస్తులు పూల దండలేసి నివాళులు అర్పించారు. ఏవో కంచర్ల శివ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఏడీవీఎల్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ పాలక మండలి సభ్యులు వలంటీర్లు పాల్గొన్నారు.
- మండవల్లి: మండలంలోని భైరవపట్నంలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా మంగళవారం నిర్వహించారు. క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతర కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు.కనుమూరు వాసురాజు, శ్రీహరిరాజు, సుబ్బరాజు,విశ్వనాథరాజు, సర్పంచ్ నీలపాల బుజ్జి, రాజా, అడుసుమిల్లి రమణ పాల్గొన్నారు. మండవల్లి గ్రంథాలయంలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి షేక్ పర్వీన పాల్గొన్నారు.
- ముదినేపల్లి రూరల్: కొరగుంటపాలెం శివారు రాజానగరంలో అల్లూరి సీతారామరాజు జయంతి మంగళవారం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామంలోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.